## కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్

### – ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

మఠంపల్లి, జూన్ 19 : బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలంలోని కామంచికుంటతండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బాణోతు చంటి కరోనాతో మూడేండ్ల క్రితం మృతి చెందాడు. అతడి స్మారకార్థం గ్రామంలో నిర్మించిన సత్రాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. చంటినాయక్ భార్య సంధ్యకు ఉద్యోగావకాశం కల్పిస్తానని, పిల్లల చదువుకు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. అనంతరం పల్లెప్రకృతి వనం వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్, జడ్పీటీసీ జగన్‌నాయక్, ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, ఏపీఓ ఉమ, సర్పంచ్ సుజాతాలాలూనాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, నవీన్‌నాయక్, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



చెక్కులు అందిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బసవయ్య

మేళ్లచెర్వు, జూన్ 19 : సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సూరిశెట్టి బసవయ్య అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఐదుగురికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.1,57,100 విలువైన చెక్కులను సోమవారం నాయకులతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బోగాల బాలవెంకట్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు కూన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, కమతం సత్యనారాయణ, సర్వయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

## అక్రమంగా బెల్లం తరలిస్తున్న వ్యక్తులపై కేసు

హుజూర్‌నగర్ , జూన్ 19 : సారాయి విక్రయిస్తున్న, నల్లబెల్లం, పటిక తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జున్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఎక్సైజ్, ఎన్ ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం పలు గ్రామాల్లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. విజయవాడ నుంచి కొత్తగూడెం తండాకు వెళ్తున్న కారును ఆపడానికి ప్రయత్నించిన ఆపకుండా వెళ్లారు. దాంతో అధికారులు దానిని వెంబడించగా కొద్ది దూరం తర్వాత కారు ఆపి అందులో ఉన్న ముగ్గురు పారిపోయారు. కారులోని ఉన్న 250 కిలోల బెల్లం, 5 కిలోల పటిక, 3 లీటర్ల సారాను స్వాధీనం చేసుకొన్నారు. పారిపోయిన వారు కొత్త తండాకు చెందిన రాజా, లచ్చిరాం, నర్సింహగా గుర్తించి వారిపై కేసు నమోదు చేశారు. దాంతో పాటు మఠంపల్లి గ్రామంలో సారా విక్రయిస్తున్న నార్ల శ్రీను, బాణోత్ దేవ్లా వద్ద నుంచి 5 లీటర్ల సారాయిని పట్టుకొని వారిపై కూడా కేసు నమోదు చేసినట్లు, గరిడేపల్లి మండలానికి చెందిన ఆరుగురు సారాయి విక్రేతలను సోమవారం తాసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

మేళ్లచెర్వు, జూన్ 19: స్థానిక స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామున స్వయంభువునికి పంచామృత అభిషేకాలు, మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, అమ్మవారికి కంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పూలతో విశేషంగా అలంకరించారు. అనంతరం దాతల సహకారంతో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బందితో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం 16k to 18k ఏజెంట్ కమీషన్ 3k, Ph: 9640258899, 9640468899.
NT-307988-All

ప్లాటు డాక్యుమెంట్ పోయినది
డాక్యుమెంట్ నెం.13954/2022, బొమ్మ నాగరాజు S/o.చంద్రయ్య, సర్వే నెం.237/8, వార్డు నెం.13, గంధంవారిగూడెం, నల్లగొండలో గల 143 గ||ప్లాటు ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. దొరికినవారు సంప్ర||9515768671.
NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059

# హరిత తెలంగాణే సీఎం కేసీఆర్ ధ్యేయం

- హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- నియోజకవర్గం వ్యాప్తంగా హరితోత్సవం

గరిడేపల్లి, జూన్ 19 : హరిత తెలంగాణే ధ్యేయంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని గానుగుబండ గ్రామంలోని వైకుంఠధామం, పరెడ్డిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన హరితోత్సవంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ ప్రాణకోటికి జీవనాధారం మొక్కలేనని, వాటి ప్రాధాన్యాన్ని గుర్తించిన సీఎం కేసీఆర్ హరితహారం ద్వారా ప్రతి సంవత్సరం కోట్లాది మొక్కలు నాటేలా చర్యలు తీసుకొంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో కేవలం నాలుగు శాతం మాత్రమే అడవులు ఉండేవని, ఇప్పుడు దానిని ఏడు శాతానికి పెంచారన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఇప్పటి వరకు 18 సార్లు పంటలకు నీళ్లు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. గ్రామంలోని వైకుంఠధామం అభివృద్ధికి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో డీపీఓ యాదయ్య, ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్ గౌడ్, జడ్పీటీసీ పోరెడ్డి శైలజారవీందర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ వనజ, సర్పంచులు పంగ వీరస్వామి, వీరంరెడ్డి లక్ష్మీశంభిరెడ్డి, గానుగుబండ ఎంపీటీసీ పరమేశ్, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి పాల్గొన్నారు.



గరిడేపల్లి : గానుగుబండలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

### మొక్కలు నాటి సంరక్షించాలి

హుజూర్‌నగర్ : సీఎం కేసీఆర్ ముందు చూపుతో హరితహారం కార్యక్రమం చేపట్టడంతో రాష్ట్రంలో పచ్చదనం పెరిగిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్ ఆవరణలో నిర్వహించిన హరితోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాలు సంక్రమంగా కురవాలన్న , స్వచ్ఛమైన గాలి కావాలన్నా మొక్కలు నాటాలన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటి సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీపీఓ యాదయ్య , మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనారవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్ రావు, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఎఫ్ఆర్ఓ గౌతమ్ కౌన్సిలర్లు ఓరుగంటి నాగేశ్వర్‌రావు, గాయత్రీభాస్కర్, గురవయ్య, కుంట ఉపేంద్ర, శంభయ్య, దొంగరి మంగమ్మ, ఎంపీడీఓ శాంతాకుమారి, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### గ్రామ గ్రామాన హరితోత్సవం

నేరేడుచర్ల : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో హరితోత్సవం నిర్వహించారు. హరితహారంలో భాగంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. మొక్కల పెంపకం వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరిస్తూ ర్యాలీలు, అవగాహన సమావేశాలు నిర్వహించారు.

మేళ్లచెర్వు : మండల కేంద్రంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఇసాక్‌హుస్సేన్, ఏఓ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ పందిళ్లపల్లి శంకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ బుస్సా లక్ష్మీశ్రీనివాస్, ఏఈఓలు దుర్గాభవాని, అన్నపూర్ణ, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కూన్‌రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మేళ్లచెర్వులో మొక్క నాటుతున్న సర్పంచ్ పందిళ్లపల్లి శంకర్‌రెడ్డి



మఠంపల్లి : మొక్క నాటుతున్న ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచులు



పాలకవీడు : గుడుగుంట్లపాలెంలో మొక్క నాటుతున్న తాసీల్దార్ శ్రీదేవి, ఎస్ఐ లింగం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంజిరెడ్డి



నేరేడుచర్ల : దిర్శించర్లలో మొక్క నాటుతున్న జడ్పీటీసీ రాపోలు నర్సయ్య, సర్పంచ్ మాగంటి మాధవి

## పంట దిగుబడి నిల్వ పద్ధతులపై శిక్షణకు దరఖాస్తులు

గరిడేపల్లి, జూన్ 19 : మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణా సంస్థ– హైదరాబాద్ సహకారంతో ఈ నెల 22న పంట దిగుబడుల నిల్వలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై 50 మందికి ఒక రోజు శిక్షణ ఇవ్వనున్నట్లు కేవీకే ఇన్‌చార్జి పీసీ బి.లవకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ రైతులు, ధాన్యం మిల్లుల యజమానులు, విత్తన వ్యాపారులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఆధార్ కార్డుతో పాటు తమ వివరాలతో కేవీకేలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం కేవీకే శాస్త్రవేత్త ఆదర్శ్, సెల్ నంబర్ 8977006813ను సంప్రదించాలని సూచించారు.

## ఎంజీయూ హాస్టళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

- ఉత్తర్వులు అందజేసిన మంత్రి సత్యవతి రాథోడ్



వర్సిటీ అధికారులకు మంజూరు పత్రం అందజేస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్

రామగిరి, జూన్ 19 : నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొత్త హాస్టళ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. దీనికి సంబంధించి ఈనెల 8న 'నమస్తే తెలంగాణ' మినీలో 'ఎంజీయూకు కొత్త హాస్టళ్లు' శీర్షికతో కథనం ప్రచురితమైన విషయం విదితమే. అయితే హైదరాబాద్ రవీంద్రభారతిలో గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సదస్సులో హాస్టళ్ల నిర్మాణానికి రూ.20 కోట్ల నిధులు మంజూరు చేస్తూ సంబంధిత పత్రాలు ఎంజీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కృష్ణారావు, ఓఎస్డీ ప్రొఫెసర్ అల్వాల రవికి గిరిజన అభివృద్ధి, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అందజేశారు. కాగా ప్రభుత్వానికి, గిరిజన సంక్షేమశాఖ వర్సిటీ అభివృద్ధికి సహకారం అందిస్తున్నందుకు ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ సీహెచ్.గోపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.